తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, ఫిబ్రవరి 23, 2025 | సంపుటి-1 సంచిక-73 పేజీలు - 11
The Largest Readers Local Digital



## బీజేపీ అభ్యర్థి
# అంజిరెడ్డిపై కుట్రలు!
### తిప్పికొడుతున్న పట్టభద్రులు

- అసత్య ప్రచారంతో అభాసుపాలు
- ప్రత్యర్థుల దిగజారుడుతనానికి నిదర్శనం
- గెలుపుపై బీజేపీ నమ్మకం.. జీర్ణించుకోలేకనే కుట్రలు
- రోజురోజుకు అంజిరెడ్డికి పెరుగుతున్న మద్దతు
- ఓటు బ్యాంకును పెంచుకుంటున్న అంజిరెడ్డి

పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ ప్రచార వేడి పెరుగుతోంది.. ఈ ఎన్నికల్లో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొనగా.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంది. అయితే ఎన్నికల వేడి ఎంతగా పెరుగుతుందో అదే స్థాయిలో అభ్యర్థుల మధ్య విమర్శ, ప్రతివిమర్శలు, అసత్య ప్రచారాలు కొనసాగుతున్నాయి. తాజాగా మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి బరిలో ఉన్న విషయం తెలిసిందే. ఎలాగైనా ఎమ్మెల్సీ స్థానాలను గెలుపొందాలని రెండు పార్టీలు వ్యూహరచనలు చేస్తున్నాయి. తాజాగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిపై సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలు దుమారం రేపాయి. రూ.30 కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నానని, ప్రచారం చేయని వారి తాటతీస్తానని అంజిరెడ్డి అల్టిమేటం జారీ చేసినట్లు ఓ కథనంతో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. దీంతో స్పందించిన బీజేపీ నేతలు ఓటమి చెందుతామనే భయంతో కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం సాగిస్తుందని విమర్శించారు. మేధావులు ఓట్లు వేసే ఈ ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపుకోసం నానా విధాలుగా కుయుక్తులు పన్నుతున్నారనడానికి అంజిరెడ్డిపై వచ్చిన ఫేక్ ఆరోపణలే నిదర్శనం. (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 3లో



జనాభా దామాషా ప్రకారం
# రిజర్వేషన్లు కల్పించాలి
### బీసీ కులగణన దేశానికే ఆదర్శం

- రేవంత్ నాయకత్వంలో సామాజిక న్యాయం
- బీసీలంతా ముఖ్యమంత్రి రేవంత్ కు రుణపడి ఉంటాం
- ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చండి
- సీఎంకు వినతిపత్రం అందజేసిన నీలం మధు
- సీఎం రేవంత్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నేతల సమావేశం
- పలు కీలక అంశాలపై చర్చ

4



# నరేందర్ రెడ్డిని గెలిపించాలి
### విద్యారంగంలో ఆయన సేవ అమోఘం

- మెదక్‌ను చార్మినార్ జోన్‌లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తా
- కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

2

## తెరపైకి మరో
# వివాదం!



- రైతు భూమి మధ్యలో నుండి రోడ్డు వేసిన వైనం
- అన్ని పత్రాలు ఉన్నా ఓ వ్యక్తి దౌర్జన్యం
- తహసిల్దార్ ఆదేశాలు సైతం బేఖాతర్
- సివిల్ మ్యాటర్ అని దాటవేస్తున్న పోలీసులు

2



కొనసాగుతున్న
# ఆందోళనలు

- డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసనలు
- మాస్కులతో మహిళల ర్యాలీ

5

# దేవాదాయ శాఖ కోడ్ ఉల్లంఘన!?



### ఏడుపాయలకు సహాయక కార్యనిర్వహణాధికారి నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ కమిషనర్
- ఎన్నికల కోడ్ వీరికి వర్తించదా ?
- చర్యలకు సిద్ధమవుతున్న ఎన్నికల సంఘం
- రిటైర్డ్ ఉద్యోగి నియామకం పట్ల పలు అనుమానాలు
- స్థానికులకు ఎందుకు అవకాశం కల్పించలేదని ప్రశ్న

4

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు సాధారణంగా బదిలీలపై కొన్ని పరిమితులు ఉంటాయి. ఎన్నికల సంఘం అనుమతి లేకుండా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను బదిలీ చేయడం కుదరదు. ఒకవేళ అత్యవసరమైతే, అందుకు తగిన కారణాలు చూపించి ఎన్నికల సంఘం అనుమతి తీసుకొని బదిలీ చేయవలసి ఉంటుంది. కానీ దేవాదాయ శాఖకు ఇవన్నీ పట్టనట్టుంది. తమ ఇష్టానుసారంగా ఏడుపాయల దేవస్థానానికి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం ఎన్నికల కమిషన్‌కు తెలియడంతో దేవాదాయ శాఖపై చర్యలకు సిద్ధమవుతున్నారు. (పాపన్నపేట-సిరిన్యూస్)

- మెదక్‌ను చార్మినార్ జోన్‌లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తా
- కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎన్నో చట్టాలు తెచ్చింది
- నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైనే ఉంది
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

# నరేందర్ రెడ్డిని గెలిపించాలి


## విద్యారంగంలో ఆయన సేవ అమోఘం



**మెదక్ టౌన్ ఫిబ్రవరి 22 (సిరి న్యూస్)** కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా 30 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవ చేస్తున్న నరేందర్ రెడ్డి విద్యావేత్తకు అవకాశమిచ్చిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరు నరేందర్ రెడ్డిని పట్టభద్రులంతా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.మెదక్ ను చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని దామోదర హామీ ఇచ్చారు. శనివారం మెదక్ లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్ లో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి ఎన్నికల



ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర నరసింహ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకమన్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనల్లో ఒక్కో హామీ అమలుచేస్తున్నామని తెలిపారు. జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని చెప్పి 56 వేల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని, దేశంలో ఎన్నో చట్టాలు తెచ్చిందని గుర్తు చేశారు. మెదక్ ను చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తా.. సానుకూల నిర్ణయం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనకు ఈ ఎన్నిక నిలువుటద్దమని అన్నారు. ఇది మనకొక ఛాలెంజ్ అని గ్యాడ్యుయేట్స్ కు ఎవరికి ఓటేయాలో తెలుసన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు బీజేపీ కి మద్దతు ఇస్తున్నారని, కేంద్ర బడ్జెట్ లో ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి రాష్ట్రానికి గాడిద గుడ్డు తెచ్చింద్రని ఎద్దేవా చేశారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అన్ని వర్గాల ప్రజలకు ఆయన అండగా ఉంటాడని సేవా గుణమున్న వ్యక్తిని ఎన్నుకోవాలని పట్టభద్రులకు సూచించారు. ఎమ్మెల్సీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా పనిచేస్తానని, నిరుద్యోగులకు ఉద్యోగ ఆహార భద్రత అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,సీనియర్ నాయకులు ఆవుల రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుప్రభాత రావు,ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, రామచందర్ గౌడ్,హాఫిజ్ ఉద్దీన్,రమేష్ రెడ్డి, జీవన్ రావు,యాదగిరి, వెంకటరమణ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE MANDAL REVENUE OFFICER, RAMAYAMPET

Lr. No. D/1699/2024 Dtd: 25.10.2024.

To,

The Sub Inspector of Police,
Ramayampet PS.

Sub: - Prajavani- Ramayampet Mandal- Submission of report against Sri Esugari Rajender Reddy R/o Komatpally for possession of land at Ramayampet shivar Sy. No. 1119/A/2/2 extent of 0.08 Gunta-Reg.


Ref: - Prajavani Complaint Dtd: 30.09.2024 Submitted by Sri. Domakonda Venkatesham, S/o Pandu R/o Ramayampet.

Your Personal attention is drawn the subject cited, one Sri. Domakonda Venkatesham, S/o Pandu R/o Ramayampet submitted a prajavani petition and stating that he has purchased the land at Ramayampet suburb Sy.No. 1119/A/2/2 extent of 0.08 Gunta for construction of residence home Accordingly constructed a boundary, but one Sri. Esugari Rajender Reddy R/o Komatpally removed the boundary and pouring Gravel at the said land and trying to encroach the said land with a threatening manner.

In view of the above you're here by directed to take Consequential action in the matter & report Compliance.

Tahsildar
Ramayampet.

Copy submitted to the Revenue Divisional Officer Medak for kind information.
Copy submitted to the District Collector Medak for kind information.



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE MANDAL REVENUE OFFICER, RAMAYAMPET

Lr. No. D/1699/2024 Dtd: 25.10.2024.

To,

The Sub Inspector of Police,
Ramayampet PS.

Sub: - Prajavani- Ramayampet Mandal- Submission of report against Sri Esugari Rajender Reddy R/o Komatpally for possession of land at Ramayampet shivar Sy. No. 1119/A/2/2 extent of 0.08 Gunta-Reg.

Ref: - Prajavani Complaint Dtd: 30.09.2024 Submitted by Sri. Domakonda Venkatesham, S/o Pandu R/o Ramayampet.

Your Personal attention is drawn the subject cited, one Sri. Domakonda Venkatesham, S/o Pandu R/o Ramayampet submitted a prajavani petition and stating that he has purchased the land at Ramayampet suburb Sy.No. 1119/A/2/2 extent of 0.08 Gunta for construction of residence home Accordingly constructed a boundary, but one Sri. Esugari Rajender Reddy R/o Komatpally removed the boundary and pouring Gravel at the said land and trying to encroach the said land with a threatening manner.

In view of the above you're here by directed to take Consequential action in the matter & report Compliance.

Tahsildar
Ramayampet.

Copy submitted to the Revenue Divisional Officer Medak for kind information.
Copy submitted to the District Collector Medak for kind information.

# తెరపైకి మరో వివాదం!



- రైతు భూమి మధ్యలో నుండి రోడ్డు వేసిన వైనం
- అన్ని పత్రాలు ఉన్నా ఓ వ్యక్తి దౌర్జన్యం
- తహసిల్దార్ ఆదేశాలు సైతం బేఖాతర్
- సివిల్ మ్యాటర్ అని దాటవేస్తున్న పోలీసులు..
- ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకొని రైతు భూ సమస్య
- కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు

**రామాయంపేట, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్) :** రామాయంపేట పట్టణానికి చెందిన దోమకొండ వెంకటేష్ పట్టణ శివారులోని సర్వే నెంబర్ 1119 లో అత్త భూమిని కొనుగోలు చేసి ఆ భూమిలో నిర్మాణం చేపడతామని సంబంధిత శాఖల అనుమతి తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలో ఓ వ్యక్తి సదరు భూమి ఆ వ్యక్తిది కాదని దర్జాగా ఆ భూమి మధ్యలో నుండి మట్టి రోడ్డును వేయడం జరిగింది. ఈ విషయంలో బాధిత వ్యక్తి తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా స్థానిక ఆర్ఐ, సర్వేయర్ పంచనామ నిర్వహించి పట్టా భూమిగా వెంకటేష్ కి చెందిందని తహసిల్దార్ ధ్రువీకరించారు. దీంతో బాధిత వ్యక్తి ఈ రోడ్డును తొలగించడానికి వెళ్తే ఆ వ్యక్తి బాధిత వ్యక్తిని బెదిరించి భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుంది. ఈ విషయంలో భయాందోళనకు గురైన బాధిత వ్యక్తి స్థానిక ఎస్సై నుండి మొదలుకొని జిల్లా ఎస్పీకి సైతం గత 15 నెలలుగా ఫిర్యాదులు చేయడం జరుగుతుంది. ఈ విషయంలో పోలీసులు ఇది సివిల్ మ్యాటర్ అని దాటవేయడం జరిగింది. ఈ విషయంలో బాధిత వ్యక్తి తహసిల్దార్ ను ఆశ్రయించగా తహసిల్దారు సైతం స్థానిక ఎస్సైకి బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా లెటర్ ఇవ్వడం జరిగింది. ఇలా ఉండగా రాజకీయ అండదండలతోనే బాధిత వ్యక్తిని వేధిస్తున్నారని బహిరంగంగా చర్చ సైతం జరుగుతుంది. ఎలాంటి పత్రాలు లేకుండా దౌర్జన్యంగా ఇలా వేధించడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇలా సదరు వ్యక్తే కాకుండా ఎంత మంది బాధితులు ఉంటారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### తహసిల్దార్ వివరణ..

రామయంపేట తహసిల్దార్ రజని కుమారిని వివరణ అడుగగా రెవెన్యూ మ్యాప్ ప్రకారం అందులోనుండి ఎలాంటి దారి లేదని అది పట్టా భూమి రికార్డు పరంగా వెంకటేష్ కు చెందిందని తెలిపారు. రెవెన్యూ మ్యాప్ ప్రకారం 1119 సర్వే నెంబర్‌లో వెంకటేష్ భూమిలో నుండి ఎలాంటి దారి లేదన్నారు.





# బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిపై కుట్రలు!

పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ ప్రచార వేడి పెరుగుతోంది.. ఈ ఎన్నికల్లో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొనగా బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంది. అయితే ఎన్నికల వేడి ఎంతగా పెరుగుతుందో అదే స్థాయిలో అభ్యర్థుల మధ్య విమర్శ, ప్రతివిమర్శలు, అసత్య ప్రచారాలు కొనసాగుతున్నాయి. తాజాగా మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి బరిలో ఉన్న విషయం తెలిసిందే. ఎలాగైనా ఎమ్మెల్సీ స్థానాలను గెలుపొందాలని రెండు పార్టీలు వ్యూహరచనలు చేస్తున్నాయి. తాజాగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిపై సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలు దుమారం రేపాయి. రూ.30 కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నానని, ప్రచారం చేయని వారి తాటతీస్తానని అంజిరెడ్డి అల్టిమేటం జారీ చేసినట్లు ఓ కథనంతో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. దీంతో స్పందించిన బీజేపీ నేతలు ఓటమి చెందుతామనే భయంతో కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం సాగిస్తుందని విమర్శించారు. మేధావులు ఓట్లు వేసే ఈ ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపుకోసం నానా విధాలుగా కుయుక్తులు పన్నుతున్నారనడానికి అంజిరెడ్డిపై వచ్చిన ఫేక్ ఆరోపణలే నిదర్శనం.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

- అసత్య ప్రచారంతో అభాసుపాలు
- ప్రత్యర్థుల దిగజారుడుతనానికి నిదర్శనం
- గెలుపుపై బీజేపీ నమ్మకం
- జీర్ణించుకోలేకనే కుట్రలు
- తిప్పికొడుతున్న పట్టభద్రులు
- రోజురోజుకు అంజిరెడ్డికి పెరుగుతున్న మద్దతు
- ఓటు బ్యాంకును పెంచుకుంటున్న అంజిరెడ్డి

## పెరుగుతున్న మద్దతు...

బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుకోసం పార్టీ కార్యకర్తలే కాకుండా విభిన్నవర్గాలకు చెందిన పట్టభద్రుల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ వారి మద్దతు పెరుగుతూ వస్తోంది. దీంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిపోతుంది. అభ్యర్థి అంజిరెడ్డి సైతం బీజేపీ ముఖ్య నేతలను కలుపుకుంటూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. అంతేగాకుండా బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం సాగించారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కమలం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సొంత జిల్లా అయిన ఉమ్మడి మెదక్‌తో పాటు నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో విస్తృత పర్యటన చేస్తున్నారు. బీజేపీ గెలుపుకోసం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాయశక్తులా పాటుపడుతున్నారు. అంతేగాకుండా పట్టభద్రుల ఓటర్లు సైతం బీజేపీ విధానాలకు ఆకర్షితులై ఈసారి పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నారు. ఈ నేపథ్యంలో పట్టభద్రులు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతోంది.

## ప్రత్యర్థుల దిగజారుడుతనం....

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు పెరుగుతున్న మద్దతును జీర్ణించుకోలేక ప్రత్యర్థి పార్టీ నాయకులు ఫేక్ కథనాలు సోషల్ మీడియాలో ప్రచారం సాగిస్తున్నారని, ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనమని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. రోజురోజుకు బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయమని స్పష్టమైందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఈ ఎన్నికలు పరాకాష్టగా మారాయని అంటున్నారు. రాష్ట్రంలో పట్టభద్ర నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పారని అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలు వారికి గుణపాఠం చెప్పేలా తీర్పు రాబోతుందని బీజేపీ నాయకులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ



పాలనకు నాంది పలికేలా శాసనమండలి ఎన్నికలు సూచికగా మారాయని, బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి పట్టభద్రుల, నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలపై మండలిలో గళం విప్పడానికి అవకాశం కల్పించాలని బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఓటర్లను కోరుతున్నారు.







## జనాభా దామాషా ప్రకారం

# రిజర్వేషన్లు కల్పించాలి

### బీసీ కులగణన దేశానికే ఆదర్శం





- రేవంత్ నాయకత్వంలో సామాజిక న్యాయం
- బీసీలంతా ముఖ్యమంత్రి రేవంత్ కు రుణపడి ఉంటాం
- ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చండి
- సీఎంకు వినతిపత్రం అందజేసిన నీలం మధు
- సీఎం రేవంత్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నేతల సమావేశం
- పలు కీలక అంశాలపై చర్చ

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన బీసీ నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. శనివారం జ్యోతిరావు పూలే భవన్ (ప్రజా భవన్ ) లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీలో బిల్లు అంశంపై బీసీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి జిల్లా నుండి నీలం మధు ముదిరాజ్, గాలి అనిల్‌కుమార్, కాట శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించి బీసీల అభ్యున్నతికై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి సమక్షంలో వినతి పత్రం అందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంతో పాటు బీసీల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఇప్పటివరకు తమ వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రత్యేకంగా మరొకసారి స్పెషల్ కులగణన డ్రైవ్ ను ఏర్పాటు చేసిన విషయం పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పలువురు బీసీ నాయకులు ముఖ్య నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు.


### ప్రత్యేక వినతి అందించిన నీలం మధు

జనాభా దామాషా ప్రకారం బీసీలోని అన్ని కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు కల్పించే అంశం ముఖ్యమంత్రి దృష్టికి నీలం మధు ముదిరాజ్ తీసుకువచ్చారు. దానికి తోడు చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ అయిన బీసీడీ నుంచి బీసీఏలోకి చేర్చాలని ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తు దీర్ఘ కాల డిమాండ్లను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ బీసీ కుల గణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి త్వరలో రాజ్యాంగ అంశాలకు అనుగుణంగా బిల్లును ఆమోదించనున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడలేని లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యావత్ బీసీ సమాజం రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. యావత్ దేశం అబ్బురపడేలా నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో చట్టబద్ధత తర్వాత అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, బీసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు సాధారణంగా బదిలీలపై కొన్ని పరిమితులు ఉంటాయి. ఎన్నికల సంఘం అనుమతి లేకుండా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను బదిలీ చేయడం కుదరదు. ఒకవేళ అత్యవసరమైతే, అందుకు తగిన కారణాలు చూపించి ఎన్నికల సంఘం అనుమతి తీసుకోని బదిలీ చేయవలసి ఉంటుంది. కానీ దేవాదాయ శాఖకు ఇవన్నీ పట్టనట్టుంది. తమ ఇష్టానుసారంగా ఏడుపాయల దేవస్థానానికి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం ఎన్నికల కమిషన్‌కు తెలియడంతో దేవాదాయ శాఖపై చర్యలకు సిద్ధమవుతున్నారు.

# దేవాదాయ శాఖ కోడ్ ఉల్లంఘన!?



- ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ కమిషనర్
- ఎన్నికల కోడ్ వీరికి వర్తించదా ?
- చర్యలకు సిద్ధమవుతున్న ఎన్నికల సంఘం
- రిటైర్డ్ ఉద్యోగి నియామకం పట్ల పలు అనుమానాలు
- స్థానికులకు ఎందుకు అవకాశం కల్పించలేదని ప్రశ్న

**ఏడుపాయలకు సహాయక కార్యనిర్వహణాధికారి నియామకం**


(పాపన్నపేట -సిరిన్యూస్) మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానానికి సహాయక కార్యనిర్వాహక అధికారిగా నియమిస్తూ అంజయ్యను నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల ఆలయ ఈవో చంద్రశేఖర్ సిబ్బంది కొరత ఉండటం వల్ల సిబ్బంది కావాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు సిఫారసు చేసినట్లు సమాచారం. దీంతో ఈనెల 19న అంజయ్యను నియమిస్తూ ఉత్తర్వులను విడుదల చేశారు. అంజయ్య కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పనిచేస్తూ గతనెల 31న పదవీ విరమణ చేశారు. కాగా తాజాగా అంజయ్యకు ఏడుపాయల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా రెండు సంవత్సరాలు నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా దేవదాయ శాఖ కమిషనర్ నియామక ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. గతంలో ఏడుపాయల ఆలయంలో పని చేసి రిటైర్డ్ అయి అనుభవం గల ఉద్యోగస్తులను నియమిస్తే బాగుండేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే ఉమ్మడి జిల్లాలో పలు దేవాలయాలల్లో పని చేస్తున్న కార్యనిర్వహణ అధికారులు ఉండగా పొరుగు జిల్లాకు చెందిన రిటైర్డ్ ఉద్యోగిని నియమించడం పలు అనుమానాలకు తావిస్తుందనే ఆరోపణలున్నాయి.

### రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వివరణ...

ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సి.సుదర్శన్ రెడ్డిని సిరి ప్రతినిధి వివరణ కోరగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అధికారులను బదిలీ చేయకూడదు. ఒకవేళ అత్యవసరమైతే తమ అనుమతులు తీసుకొని మాత్రమే బదిలీ చేయాలి. అలా కాకుండా బదిలీ చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లేనని తెలిపారు. ఈ విషయంపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

### దేవదాయ శాఖ ఆర్‌జేసీ రామకృష్ణారావు వివరణ

దేవదాయ శాఖ కమిషనర్ వివరణ కోసం ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేకపోవడం వల్ల ఆర్‌జేసీ రామకృష్ణారావును అడుగగా మాకు ఏమి తెలవదని, కమిషనర్ చెప్పినట్లుగా ఆర్డర్ జారీ చేశామని తెలిపారు.



Office of the Commissioner,
Endowments Department, Telangana, Hyderabad.

L.Dis.No.B2/1913/2025, dt:19.02.2025.

Sub:- Endowments Department - Sri Anjaneya Swamy Devasthanam Kondagattu,- Sri Y. Anjaiah, Assistant Executive Officer Retirement on 31-01-2025 on attending the age of superannuation - Utilize the service at Sri Edupayala Vana Durga Bhavani Temple - Nagasanipally (V) - Papannapet (M) Medak District for a period of (2) years – Orders issued.

Ref: Rc.No.A1/98/2025, dt:21.01.2025 from the Regional Joint Commissioner, Endowments Department, Hyderabad.

$$$

In the circumstances reported by the Regional Joint Commissioner, Endowments Department, Hyderabad in the reference cited, permission is hereby accorded to the Executive Officer, Sri Edupayala Vana Durga Bhavani Temple, Nagasanipally (V), Papannapet (M), Medak District to engage and utilize the services of Sri Y. Anjaiah, Assistant Executive Officer (Retd) on outsourcing basis for a period of (2) years on remuneration @ Rs.25,000/- pm in the interest of the better administration of the temple.

// By order of the Commissioner //

Sd/- Jyothi K
Additional Commissioner

//f.b.o.//

Superintendent

To
1. The Regional Joint Commissioner, Endowments Department, Hyderabad.
2. The Executive Officer, Sri Edupayala Vana Durga Bhavani Temple - Nagasanipally (V), Papannapet (M), Medak District.(Through Sl.No.1)
3. Copy to the Assistant Commissioner, Endowments Department, Medak.
4. Copy to the individual.
5. Extra.



## గొర్రెలకు గ్రాసం కరువు



# మూగ జీవాల ఆకలి గోస

- గ్రాసం కోసం ప్రారంభమైన వలసలు
- కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌కు గొర్రెలను తీసుకెళ్తున్న కాపరులు

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 22 (సిరి న్యూస్)** గ్రాసం కోసం గొర్రెల వలసలు ప్రారంభమయ్యాయి దీంతో మండలంలోని ఆయా గ్రామ శివారులలో పంటలు ఉండ డంతో చెట్లు గట్లు వెంట మేత సైతం తగ్గుముఖం పట్టిం ది. దీంతో గ్రామాల శివారు భూముల్లో గొర్రెలకు సరైన గ్రాసం కరువు కావడంతో మండలం లోని ఆయా గ్రామా ల నుండి గొర్ల మందలు పెద్ద ఎత్తున మాజీర తీరం వైపు వెళ్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.మానూర్, నాగల్ గిద్ద మండలాల్లో కలిపి 12 వేల గొర్రెలు ఉండగా ఇందులో 9 వేల వరకు నాగల్ గిద్ద, మండలంలో ఉన్నాయని పేర్కొన్నారు. గొర్రెల సంఖ్య పెరగ డంతో శివారు ప్రాంతాల వెంట గ్రాసం తగ్గిపోవడం జరిగిందని పెంప కం దారులు అంటున్నారు. దీంతో గ్రామాల్లోని ఉన్న గొర్రెలు అన్ని మాజీర నది పరివాహ వెంట గ్రాసం కోసం వెళుతున్నాయి నాగల్ గిద్ద, మండలంలో మాంజీర నది తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించి ఉమ్మడి మండలంలో దాదాపు 40 కిలోమీటర్ల మేర ప్రవహించడం జరుగుతోంది. దీంతో ఎగువ ప్రాంతం గ్రామాలకు చెందిన గొర్రెలు అన్ని దిగువ ప్రాంతాలకు వలసలు ప్రారంభమవుతాయి మరికొన్ని మండలాలకు చెందిన గొర్రెల కాప రులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్, పరివాహక వెంట వలస వెళుతున్న గొర్రెల మందలు నిజాంసాగర్, పరివాహకం వెంట మందలు దాదాపుగా మూడు నెలల పాటు ఉండటం జరుగుతుంది అని పెంపకం దారులు అంటున్నారు. దీంతో ప్రతి మందకు ఇద్దరు చొప్పున కాపరులు ఉండటం జరుగుతోంది. వేసవికాలం చివరి వరకు మందలు అక్కడక్కడ తిష్ట వేసి ఉండటం జరుగుతుందన్నారు. వర్షాకాలం ప్రారంభం నాటికి మళ్ళీ స్వస్థలాల కు తిరుగు ముఖం పడతా అన్నారు. మందలు అధికంగా ఉన్న గ్రామాలు ఇవే మానూరు, ఉమ్మడి మండలంలో గొర్రెలు అత్యధికంగా నాగల్ గిద్ద ప్రాంతంలోనే ఉంటాయన్నారు. ఇందులో ఒక్క కారమంగి లోనే 4000 వరకు గోర్లు ఉన్నాయన్నారు. వీటితో పాటు ఉట్ పల్లి, ఔదాద్పూర్, ముక్టపూర్ గ్రామాలతో పాటు మనూరు, మండలంలో పులకుర్తి బేల్లాపూర్ తుమ్ నూరు, దుద్దగొండ, బోరంచ గ్రామాల్లో గోర్లు అత్యధికంగా ఉన్నాయన్నారు.





# కొనసాగుతున్న ఆందోళనలు

- డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసనలు
- మాస్కులతో మహిళల ర్యాలీ



**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 22 సిరి న్యూస్:** పచ్చని అటవీ ప్రాంతం నుండి డంపింగ్ యార్డ్ ఏర్పాటును తొలగించే వరకు ఈ ఆందోళన కార్యక్రమం విరమించేది లేదని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. గత 14 రోజులుగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఆందోళన చేపడుతున్న ప్రభుత్వం నుండి మాత్రం ఎలాంటి స్పందన రాలేదని వారు వాపోతున్నారు. ప్రస్తుతం కాలుష్యం వాయువులతో భరించలేని పరిస్థితిలో ఉన్నామని ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరిగితే మా బతుకులు ఆ గమ్య గోచరంగా మారుతాయి వారు అన్నారు. గత 13 రోజులుగా చేపడుతున్న వెళ్లే నిరాహార దీక్షలో సనత్ మరియు రాజు మిత్రుల బృందం దీక్షలో పాల్గొన్నారు.

అదేవిధంగా నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలలో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జోరుగా చేపడుతున్నారు గ్రామాలు అన్నీ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో అంతర్య ఏమిటో నని వాళ్ళు ప్రశ్నిస్తున్నారు.

### మాస్కులతో మహిళల ర్యాలీ

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా మాస్కులతో మహిళల ర్యాలీ శనివారం నాడు నిర్వహించారు. కానుకుంట చౌరస్తా నుండి టోల్గేట్ వరకు ఈ ర్యాలీని నడిపించారు. వద్దు వద్దు ఈ డంపింగ్ యార్డ్ మాకు వద్దు అంటూ నినాదాలతో మారు మోగిపోయింది.

# ఇద్దరు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్తర్వులు జారీ



**సంగారెడ్డి ఫిబ్రవరి 22 ( సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా కమిటీ రెబల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల వరుస గృహంలో విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సబ్ స్టేషన్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.నారాయణఖేడ్ ఆర్టీవో అశోక్ చక్రవర్తిని జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు.ఆరీవో గురువారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో, ఇబ్బందితో మాట్లాడి విద్యార్థులు వంట చేసిన విషయం అని కలెక్టర్కు నివేదించారు. ఆర్డీవో నివేదిక ఆధారంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, జి. మహేష్, మ్యాస్ ఉపాధ్యాయులు, కే శివకుమార్ లను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్కు గురైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని సూచించారు.





# బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తాం..

## మెదక్ పార్లమెంట్ బీఎస్ఎన్ఎల్ బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 23(సిరి న్యూస్):** సంగారెడ్డి బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన బిఎస్ఎన్ఎల్ బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ బలోపేతం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి చేపట్టాల్సిన చర్యలు, సంస్థ పునరుజ్జీవనానికి అవసరమైన మార్గసూచీలు పై సభ్యులు, అధికారులు విస్తృతంగా చర్చించారు. ఈసందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సేవల విస్తరణ, నూతన టెలికాం సౌకర్యాల ఏర్పాటు, ఆధునిక సాంకేతికతలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశా లపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బిఎస్ఎన్ఎల్ సంస్థ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు అధికారులు, కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా, మెదక్ పార్లమెంట్ పరిధి నుంచి నూతనంగా టెలికాం అడ్వైజరీ కమిటీకి సభ్యులుగా నియమితులైన వ్యక్తులను అధికారికంగా కమిటీకి పరిచయం చేయడం జరిగింది. కొత్తగా నియమించబడిన సభ్యులు తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ బిఎస్ఎన్ఎల్ సంస్థ అభివృద్ధికి సహకరించాలన్న ఆశయాన్ని సభలో వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు, టెలికాం రంగ నిపుణులు, కమిటీ సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు హాజరై, వివిధ అంశాలపై చర్చించి, సంస్థ బలోపేతానికి గణనీయమైన నిర్ణయాలను తీసుకున్నారు.





# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



- విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- పాఠశాలల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 22 ( సిరి న్యూస్ ):** రామచంద్రాపురం మండల పరిధిలోని, వెలిమెల మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల, ఉస్మాన్ నగర్ కస్తూరిబాబ్ గాంధీ బాలికల పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా పాఠశాలల్లో వంటగదిని డైనింగ్ హాల్‌ను, స్టోర్ రూమ్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పిల్లలకు రుచికరమైన వంట వండి పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు శ్రద్ధతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తో మాట్లాడి వారి నైఫ్ నైపుణ్యాలను పరిశీలించారు.

పరీక్షలు రాసే విధానం పై విద్యార్థులకు పలు సూచనలు అందించారు. విద్యార్థులకు మెరుగైన వసతితో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతిలో మెరుగైన ఫలితాలు 10/10 సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచిం చారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఈవో వెంకటేశ్వర్లు, కళాశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 22 సిరి న్యూస్:** చిన్నతనంలోనే ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని తన తోటి మిత్రులకు విద్యాబోధన అందించిన బొంతపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు . శుక్రవారం పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవంను జరుపుకున్నారు. కలెక్టర్ గా అక్షిత విద్యాశాఖ అధికారిగా నిహాల్ మండల విద్యాశాఖ అధికారిగా కార్తీక్ కాంప్లెక్స్ హెచ్ఎం గా ప్రణయ్ అమ్మ దర్శ పాఠశాల చైర్మన్ అమూల్య, ఉపాధ్యాయులుగా ఆయేషా బేగం, నిహాల్, సుజనా, ఆరోహి, శ్రీవాణి, ధనుశ్రీ ,సౌమ్య , పర్వాన, అమిత్ కుమార్, పల్లవి, హర్షిత, వివేక్ కుమార్, కాజల్ వివరించారు. ప్రధానోపాధ్యాయులు అంజయ్య ఉపాధ్యాయులు అబ్దుల్లా, వినోద్, కుమార్, సునీత, అపర్ణ, శారద, బుజ్జి బాయ్, నిర్మల, కవిత, జ్యోతి విద్యార్థులు బోధిస్తున్న తీరును పర్యవేక్షించి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ

**పెద్ద శంకరంపేట, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** పెద్దశంకరంపేటమండలపరిధిలోని 33/11 కేవీ రామోజీ పల్లి, బూరుగుపల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో ఆదివారం ఉదయం 10:00నుండి మధ్యాహ్నం 2:00వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, మండల విద్యుత్ శాఖ ఏ ఈ యాసిన్ తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్, లో భాగంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపా రు. వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చూసుకోవాలని అన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని ఏఈ యాసిన్ తెలిపారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**చిలిపిచేడ్, ఫిబ్రవరి 22 సిరి న్యూస్ :**

చిలిపిచేడ్ మండలంలోని ఫైజాబాద్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్ శివకుమార్ ఉపాధ్యాయులుగా ఎం నిహారిక తనయశ్రీ రమ్యశ్రీ కార్తీక్ పూజ సాత్విక దుర్గ ప్రసాద్ మనోజ్ఞ చైతన్య వంజర కార్తీక్ డిఈఓగా అఖిల్ ఎంఈఓ గా నవదీప్ ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వారి వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ, రజిత, నారాయణ, శ్రీలత, ఆనంద్ లు పాల్గొన్నారు.

# వరిగుంతం గ్రామంలో నూతన వారాంత సంత ఏర్పాటు



**కొల్చారం, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని వరిగంతం గ్రామ పంచాయితీలో నూతనంగా ప్రతి శనివారం వారాంతపు సంత ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల తండాలకు ఉపయోగంగా ఉండేందుకు వారాంతపు సంత శనివారం నాడు ప్రతివారం ఉంటుందని మండల నాయకులు గ్రామ వాసులకు ఉపయోగంగా ఉండేందుకు సంతను లాంఛనంగా ప్రారంభించినట్లు ముత్యం గారి సంతోష్ కుమార్ తెలిపారు. సమీప తండాలకు తాజా కూరగాయలు అమ్మేందుకు ఎక్కడికి వెళ్ళవలసిన అవసరం లేదని తమ మండల పరిధిలోని అనేక గ్రామాలకు చెందిన ప్రజలు శనివారం సంత ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ స్థానంలో అశ్విత్ నాయక్



**మెదక్ రూరల్, ఫిబ్రవరి 22 సిరి న్యూస్ :** అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని వెలుగు పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించగా ప్రథమ స్థానంలో నిలిచాడు. మల్కాపూర్ తండాకు చెందిన అశ్విత్ నాయక్, మక్త భూపతిపూర్ ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో చదువుతున్నారు. ఈ సందర్భంగా అశ్విత్ నాయక్ సైన్స్ ఫెయిర్‌లో ధాన్యం రాశిని సులభంగా ఎత్తుట ప్రాజెక్టు చేశారు .మెదక్ జిల్లాలో ప్రథమ బహుమతి గెలుచుకున్నరు. ప్రైజ్ మనీ రూ. 3000 అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, మల్కాపూర్ మాజీ సర్పంచ్ సరోజాన్ మల్కాపూర్ తాండ ప్రజలు అభినందించారు.

# లిటిల్ డిస్కవరీ ప్రోగ్రాం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 22 ( సిరి న్యూస్ )** రైజింగ్ స్టార్ ప్లే స్కూల్లో శనివారం లిటిల్ డిస్కవరీ ప్రోగ్రాం నిర్వహించారు. పిల్లలకు ఆచరణాత్మక అన్వేషణ, ఆవిష్కరణ, కార్యకలాపాలు ద్వారా ఉత్సాహకత అభ్యాసాన్ని, పెంపొందించ డంపై దృష్టి పెరుగుతుందని, కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. పిల్లలు తమ తరగతిలో నేర్చుకున్న దానిని, ప్రాజెక్టు వర్క్ ద్వారా తల్లిదండ్రులకు తెలియజేయ డం జరుగుతుందని, దీనివల్ల ప్రయోజనం, ఎక్కడైతే పిల్లలు నేర్చుకున్నది, తయారుచేసినది, తల్లిదండ్రులకు చెప్పడం ద్వారా, ఒక కాన్ఫిడెన్స్, పెరుగుతుం దని, దీనివలన పిల్లలు ఎక్కడ వీక్ గా ఉన్నారు, ఎక్కడ స్ట్రాంగ్ గా ఉన్నారు, తెలుసుకుంటారు.ముఖ్యంగా పిల్లల్లో స్టేజ్ ఫెయిర్ పోతుందని దీనివల్ల రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద పెద్ద కార్యక్రమాలు చేయడానికి ఆసక్తి చూపుతారని స్కూల్ యాజమాన్యం తెలిపారు. ప్లే గ్రూప్ నర్సింగ్ పి పి ,1 పి పి, 2 విద్యార్థులు పాల్గొన్నారు.



# సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 2వ రోజు ఘనంగా 25 వసంతాల రజతోత్సవ వేడుకలు

శుక్రవారం నాడు పట్టణంలోని స్థానిక సంగారెడ్డిలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 25 వసంతాల రజతోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం రెండోరోజు కూడా కొనసాగాయి.

- సంగారెడ్డి, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్)

- విద్యార్థులు జీవితంలో ఎదగడానికి తగిన సమయం ఇవ్వండి
- విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ముఖ్యఅతిథి నవీష్ హనమంత రె డ్డి
- విద్యయొక్క గొప్పదనాన్ని వివరించిన సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ.సలోమోన్ రెడ్డి, డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి

మొదట చిన్నారుల స్వాగత నృత్యం ఆతం తో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన నవీష్ హనుమంతు రెడ్డి, కార్మెల్ హైస్కూల్ చింతల్ చెరువు ప్రిన్సిపాల్ బ్రదర్ మరియానంద్ రెడ్డి, గౌరవ ఫాదర్ శ్రీ అమల్ ఫ్రాన్సెస్ , సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత గౌరవ ఈ పాపులమ్మ సోలోమోన్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్, ప్రధానో పాధ్యాయులు ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాలరెడ్డి,పాఠశాల డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ యల్. ప్రదీప్ కుమార్, సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ.జ్యోతి రెడ్డి, సెయింట్ ఆంథోనీస్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జవహర్, అడ్వైజర్ డాక్టర్ కృష్ణకుమారి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ప్రైమరీ విద్యార్థులచేత సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. ఇందులో విద్యార్థుల 'జీవిత ప్రయాణం' అనే స్కిట్‌తో విద్యార్థుల జీవిత ప్రయాణం ఎలా ఉండాలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఇందులో వివిధ రకాల డ్యాన్స్ లు, జీవిత కథ అందరి మనసులనూ ఆకట్టుకునే విధంగా జరిగాయి. ఇట్టి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు




**చేగుంట, ఫిబ్రవరి 21 సిరి న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీచర్ ఎమ్మెల్సీ,గ్రాడ్యుయేట్ సమావేశానికి చేగుంట మండలం నుంచి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు. పట్టభద్రులు, టీచర్లు ప్రచారానికి గ్రామాలకు వెళ్ళినప్పుడు స్వచ్ఛందంగా అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. మండలంలోని ఉన్న అన్ని గ్రామాల్లోని టీచర్లు పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే సమస్యలపై పోరాడుతారని నమ్మకం ప్రజల్లో ఉందని అలాగే ఈ విజయంతో వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్లు భారీ ఎత్తున ఎ ంపిటిసిలు, స ర ్పంచులు, జ డ్పిటిసిలు, గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,మహేష్,ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ వెంగల్ రావు మాజీ సర్పంచ్ భాస్కర్, అయిత పరంజ్యోతి, రాజగౌడ్, నాగేష్ గుప్తా, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్, అంజగౌడ్, భాగ్యరాజు, బాలిరెడ్డి,బాసరాజు,మహిళా జనరల్ సెక్రటరీ కుర్మ లక్ష్మి, రాంపూర్ శ్రీనివాస్,పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకు వాడడం ఆరోగ్యానికి హానికరం




### జిల్లా సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధి లోని కల్హేర్ మండలంలో పొగాకుతో తయారైన వస్తువులను మనిషి ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరమని పొగాకు నియంత్రణ విభాగం జిల్లా సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి. తెలిపారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని కల్హేర్ హఃథళఃళక్ష గవర్నమెంట్ జూనియర్ కాలేజి వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పొగాకు ఉత్పత్తులు మనిషి వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని,ప్రతి ఒక్కరూ పొగాకు వల్ల జరిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.పొగాకు ఉత్పత్తులైన బీడీ చుట్ట,సిగరెట్,జరదా,తంబాకు,పాన్ మసాలా లాంటివి ఉపయోగించరాదన్నారు.వీటి వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్,నోటి క్యాన్సర్,శ్వాసకోస మరియు గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ.200లు జరిమానా కూడా విధిస్తామన్నారు. విద్యాలయంలో చుట్టూ ఉత్పత్తుల అమ్మకం నిషేధం విద్యాలయాల చుట్టూ ఎవరైనా పొగా ఉత్పత్తి అమ్మినచో జరిమానా విధించడం జరుగుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజాసింగ్ ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ వైద్య సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం



**వెల్దుర్తి ఫిబ్రవరి 22 సిరి న్యూస్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి అన్నారు. మెదక్, నిజామాబాద్,అదిలాబాద్, కరీంనగర్, కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తరపున వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టభద్రుల ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ నాయకులతో కలిసి చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని. అలాగే అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది అని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. మండల వ్యాప్తంగా పట్టభద్రుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తాం అని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్, వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి, నాయకులు తలారి మల్లేశం జగ్గ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వితంతు పింఛన్ కోసం నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూపు



**చౌటకూర్, ఫిబ్రవరి23 సిరి న్యూస్** సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండల పరిధిలోని తాడ్ దాన్ పల్లి గ్రామంలో ఎర్రోళ్ల సుశీల భర్త ఎర్రోళ్ల కృష్ణ కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటారు 2021 సంవత్సరం లో కృష్ణ అనారోగ్యంతో చనిపోగా అతని భార్య సుశీల వితంతు పింఛన్ కోసం అప్పటినుండి ఇప్పటివరకు మండల అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ రాక ఇబ్బంది పడ్డ సుశీల ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా వస్తుందేమో అని ఎదురుచూస్తున్న ఈ ప్రభుత్వం వచ్చి కూడా సంవత్సరం గడిచిపోయిన ఇప్పటికీ పెన్షన్ రాకపోవడంతో ఇప్పటికైనా పెన్షన్ ఇప్పించాలని ఇల్లు గడవడం చాలా ఇబ్బందిగా ఉంది అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా మంత్రి దామోదర రాజనర్సింహా సంబంధిత అధికారులు గానీ పెన్షన్ ఇప్పించాలని ఆమె కోరారు

# విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ



**అందోల్, ఫిబ్రవరి 22 సిరి న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత బాలికల, బాలుర పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జెల్ల భాగయ్య (సౌలు )చేతుల మీదుగా ప్యాడ్, పెన్సిల్,ఏరాజర్, చార్పనర్, స్కేల్, హాల్ టికెట్ కవర్స్, పెన్నులు పంపిణీ చేశారు. పది పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని త్రిబుల్ ఐటీ సెలెక్ట్ కావాలన్నారు. బాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ దేవదాస్ గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాధాబాయ్ , గంగోళ్ళ శశికుమార్, కుంటి నాగేందర్, రఘు,కుంటి వినోద్, బట్ట అశోక్, పెంద అరవింద్, పెండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్ సొసైటీలో మూడో రోజు కొనసాగిన విచారణ



**రామాయంపేట ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** కోనాపూర్ సొసైటీలో శనివారం మూడవ రోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా విచారణ అధికారి మాట్లాడుతూ రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఆదర్శవంతమైన సొసైటీ గా పేరొందిన కోనాపూర్ సొసైటీలో గతంలో వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలపై అధికారులు గ్రామంలో గత మూడు రోజుల నుండి విచారణ చేపట్టారు. ఈ మేరకు కోనాపూర్ గ్రామంలో గల సొసైటీలో రెండు కోట్ల 26 లక్షల రూపాయల ఆరోపణలపై విచారణ ప్రారంభించడం జరిగిందని అధికారి పేర్కొన్నారు. ఈ విచారణలో భాగంగా మాజీ సొసైటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి. మాజీ సీఈవో గోపాల్ రెడ్డిల తో పాటు సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ పంపు నిర్వాహకులను వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు.విచారణలో ఇచ్చిన వివరాలతో నివేదికను పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా ఆత్మలింగేశ్వరస్వామి ప్రాణప్రతిష్ఠా మహోత్సవాలు

**ప్రత్యేక పూజలు చేసిన జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్**



**శంకరంపేట, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాల్లో శనివారం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. శనివారం ప్రతిష్ఠ మహోత్సవాలలో భాగంగా దేవత పూజలు, మూల మంత్ర హవనం, రుద్ర హోమం, ధాన్య అభిషేకం, పుష్పాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పూజా కార్యక్రమాల లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ గొట్టిముక్కుల గ్రామ పెద్దలు ఆలయ కమిటీ బాధ్యులు దత్తు, సూర్యప్రకాష్, హనుమంతు సంగయ్య, కిషన్, గంగారాం, కృష్ణమూర్తి, బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ, శ్రావణ్ కుమార్, బొగుడాల కృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వితంతు పింఛన్ కోసం నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూపు



**చౌటకూర్, ఫిబ్రవరి23 సిరి న్యూస్** :సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండల పరిధిలోని తాడ్ దాన్ పల్లి గ్రామంలో ఎర్రోళ్ల సుశీల భర్త ఎర్రోళ్ల కృష్ణ కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటూరు 2021 సంవత్సరం లో కృష్ణ అనారోగ్యంతో చనిపోగా అతని భార్య సుశీల వితంతు పింఛన్ కోసం అప్పటినుండి ఇప్పటివరకు మండల అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ రాక ఇబ్బంది పడ్డ సుశీల ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా వస్తుందేమో అని ఎదురుచూస్తున్న ఈ ప్రభుత్వం వచ్చి కూడా సంవత్సరం గడిచిపోయిన ఇప్పటికీ పెన్షన్ రాకపోవడంతో ఇప్పటికైనా పెన్షన్ ఇప్పించాలని ఇల్లు గడవడం చాలా ఇబ్బందిగా ఉంది అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా మంత్రి దామోదర రాజనర్సింహా సంబంధిత అధికారులు గానీ పెన్షన్ ఇప్పించాలని ఆమె కోరారు

## బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**ప్రజాతీర్పు బీజేపీ వైపే అంటున్న నర్సాపూర్ ఎన్నికల ఇంచార్జ్ పద్మారెడ్డి**



వెల్దుర్తి ఫిబ్రవరి 22, సిరి న్యూస్ : శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలో పట్టభద్రులు మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నర్సాపూర్ ఎన్నికల ఇన్చార్జులు పద్మా రెడ్డి, సులోచన , మండల అధ్యక్షుడు పడిగే దాసు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ శాసనమండలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా రానున్నదని ఆమె అన్నారు. ఈ మార్పులో విద్యావంతులు మేధావులు , ఉపాధ్యాయులు, కీలక పాత్ర పోషించి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తారని ఆమె చెప్పారు. అలాగే మండలంలో ఉన్న పట్టభద్ర మరియు ఉపాధ్యాయ, ఓటర్ల వద్దకు వెళ్లి బిజెపి అభ్యర్థుల ఎన్నికల కరపత్రాలు అందజేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపి అభ్యర్థులకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ కర్రె వెంకటేశం బీజేవైఎం మండల అధ్యక్షులు నవీన్ మాజీ అధ్యక్షుడు కోదండం శేఖర్ గౌడ్ మండల నాయకులు శివరాములు బాలకిషన్ రమేష్ వెంకటేశం మరియు భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పంటలు ఎండుతున్నా పట్టించుకోరా?





▪ విద్యుత్ ఏఈ ని నిలదీసిన రైతులు

**ఝరాసంగం ఫిబ్రవరి 22 సిరి న్యూస్:** ట్రాన్స్ ఫార్మర్ కాలి వారం రోజులు గడుస్తున్నా పట్టించుకోరా? అంటూ మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ రైతులు శనివారం ఝరాసంగం విద్యుత్ ఏఈ ను రైతులు నిలదీశారు.మొదట సబ్ స్టేషన్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. తాము సాగు చేసిన మొక్కజొన్న, ఆలుగడ్డ పంటలు ఎండిపోతుండగా ప్రైవేటు వెంచర్ యాజమాన్యం కోసం విద్యుత్ సరఫరా ను నిలిపివేశారని రైతులు మల్లికార్జున్ పాటిల్ , మాణిక్ రావు, శివన్న, పాండు, లాలన్న, సంతోష్ రెడ్డి లు వాపోయ్యారు. విద్యుత్ సమస్య వల్ల తమ సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని పలుమార్లు తెలిపిన సంబంధిత ఏఈ పెడచెవిన పెడుతున్నారు. ఎప్పుడూ చూసిన విధులకు హాజరు కాదన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారించకపోతే జిల్లా స్థాయిలో ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

# ఏకాగ్రతతో చదివితే విజయం మీదే

**మోటివేషనల్ స్పీకర్ లోకనాథం**



**హత్నూర, ఫిబ్రవరి 22 సిరిన్యూస్ :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని బోరుపట్ల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాజు, ఆధ్వర్యంలో శనివారం మోటివేషనల్ స్పీకర్ లోకనాథం పదవ తరగతి విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి, గురికావొద్దు అని ఆరోగ్యపరంగా చాలా జాగ్రత్తగా తీసుకోవాలని సరైన ప్రణాళికతో చదివితే 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకోవచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి విద్యార్థులు సీక్రెట్ ఆఫ్ ఎక్సెస్ టైం మేనేజ్మెంట్ మెమోరీ టెక్నిక్స్ గోల్ సెట్టింగ్ తదితర అంశాలపై సరైన ప్రణాళికతో చదివితే పదికి పది మార్కులు సాధించవచ్చని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు బట్టి పట్టకుండా మనసుపెట్టి చదువుతే సాధ్యం కానిది ఏది లేదని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోరుపట్ల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

అందోల్, ఫిబ్రవరి 22 సిరి న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల, బాలుర పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జెల్ల భాగయ్య (సొలు )చేతుల మీదుగా ప్యాడ్, పెన్సిల్,ఏరాజర్, చార్ప్నర్, స్కేల్, హాల్ టికెట్ కవర్స్, పెన్నులు పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని ట్రిబుల్ ఐటీ సెలెక్ట్ కావాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో బాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ దేవదాస్ గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాధాబాయ్ , గంగోళ్ళ శశికుమార్, కుంటి నాగేందర్, రఘు,కుంటి వినోద్, బట్ట అశోక్, పెండ అరవింద్, పెండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఆట పాటలతో చదివించండి

- చండి అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ దే పరిశీలించిన సూపర్వైజర్ సంతోష



**శివంపేట్ ఫిబ్రవరి 22( సిరి న్యూస్ ):** శివంపేట అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఆట పాటల ద్వారా విద్య బోధన చేస్తామని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష్ తెలిపారు. శనివారం మండలంలోని చండి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ఈసిసిఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) డే లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రతి నెల నాలుగో శనివారం అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నేర్పిన ఆటలు పాటలు, కథలకు, సంబంధించి ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు ఇస్తున్నా మని చెప్పారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అంగ న్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో ఈ బాజా పోటీలు







**నర్సాపూర్, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్) :** బాహా సే ఇండియా 2025 యొక్క మూడవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాహా సే ఇండియా అధ్యక్షుడు, మారుతీ సుజుకీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శ్రీసివి రామన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జట్ల విద్యార్థులను పూర్వ విద్యార్థులను కమిటీలను సాంకేతిక బృందాలను న్యాయమూర్తులను కలిసి ఈవెంట్ గురించి వాటి ప్రాముఖ్యతను ఉద్యోగ అవకాశాలు, ప్రస్తుత ఆటోమోటిక్ ఈ ఎలక్ట్రానిక్ వెహికల్ గురించి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకొని అభినందనలు తెలిపారు. అనంతరం డైనమిక్ ఈవెంట్ ను ప్రారంభించారు. శ్రీసివి రామన్ మెకానికల్ ఎలక్ట్రానిక్ ఎవల్యూషన్ పద్ధతులను పరిశీలించి సూచనలు ఇచ్చారు. వర్షపు తుఫాను పరీక్ష వాటర్ ప్రూఫింగ్, కనిష్ట వోల్టేజ్ లీకేజీకోసం మూల్యాంకనం కొత్తగా ప్రవేశపెట్టిన సాంకేతిక మూల్యాంకాలను అడిగి తెలుసుకున్నారు ఆధునిక ఆటోమేటిక్ పురోగతిని అనుగుణంగా పరీక్ష పద్ధతులను ఈ బాహా సే ఇండియా ఎలా అభివృద్ధి చెందుతుందో అనే విషయాన్ని తెలుసుకుని.ఈ బాహా కు ఉన్న అనుభవాలను పంచుకున్నారు.

ఈ బాహా సే ఇండియా 2025 యొక్క మూడవ రోజు విద్యార్థులు ముందుకు సాగడం వల్ల ఉత్తేజ కరమైన పరిణామాలు జరిగాయి. ఇంజినీ రింగ్ యొక్క పనితీరు పరిమితులు ఇ వేంటి యొక్క సాంకేతిక సవాళ్ల నుండి అధిక అంచ నాలతో పోటీ జట్లలో అత్యుత్తమ ప్రదర్శనను అందించడం విద్యార్థుల ఖచ్చితమైన పనితీరు ప్రదర్శించడం యాక్సిలరేషన్ యుక్తి సైడ్ ఫుల్ సస్పెన్షన్ అండ్ ట్రాక్షన్ వంటి కీలకమైన పరీక్షలు నిర్వహించబడ్డాయి.ఈ బాజా పోటీల లో వివిధ రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు ఈ సాంకేతిక తనిఖీలలో 71 బృందాలు పాల్గొనగా 45 బృందాల తనిఖీలు విజయవంతమయ్యాయి.

## మురుగు కాలువల పనులు ప్రారంభించాలి




**చేగుంట, ఫిబ్రవరి 22 సిరి న్యూస్ :** మురుగు కాలువ పనులు ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ కు ఒకటో వార్డు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు కాలనీవాసులు మాట్లాడుతూ ఔరంగాబాద్ మొదటి వార్డు పరిధిలో బీసీ కమిటీ హాల్ దగ్గరలో మురుగు నీటి సరఫరా కొరకు రెండు మురుగు కాలువలు ఉన్నాయని ఆ కాలువలను బీసీ సంఘం దగ్గర వరకు మాత్రమే నిర్మాణంలో ఉన్నది ఒకటే. ప్రవహించే మురుగునీరు వలన దోమలతో కాలనీవాసులు రోగాల పాలవుతున్నామని తెలిపారు. మురుగు నీటి వలన వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని అన్నారు. మురుగునీరు వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న రెండు మురికి కాలువలకు మరమ్మతులు చేయకుండా వదిలి పెట్టారని కాలనీ నుండి వచ్చే మురికి కాలువల పనులు తొందరగా ప్రారంభించి బాధలు తీర్చాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కాలనీవాసులు కోరారు.

# నేడు ప్రవేశ పరీక్ష

**కొల్చారం ఫిబ్రవరి 22 సిరి న్యూస్ :** మండల కేంద్రమైన కొల్చారం గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష 23వ తేదీ ఆదివారం నాడు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సత్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి పూర్తి కావస్తున్న విద్యార్థినిలకు 680 మంది విద్యార్థులకు 5వ తరగతి ప్రవేశం కొరకు పోటీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆమె అన్నారు.



# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



### మండల విద్యాధికారి విట్టల్

**చిలిపిచెడ్, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** మండలానికి నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు మండల వనరుల కేంద్రంలో బోధనపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విట్టల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది నూతన ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రార్థన సమయానికి పాఠశాలకు వెళ్లాలని 100% విద్యార్థులు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలని విద్యార్థులకు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉంటూ నైతిక విలువలు పెంపొందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య బలోపేతం కొరకు నూతన బోధనోపకరణాలను ఉపయోగించి బోధన ఉండాలని, విద్యార్థుల తల్లిదండ్రులను సమన్వయం చేయాలి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో,చండూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హరి సింగ్ చిలిపిచేడు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు రమేష్ నూతన ఉపాధ్యా యులు పాల్గొన్నారు .

## చికెన్ పై అపోహలు నమ్మవద్దు

### మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్



**గౌడ్రామాయంపేట, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** చికెన్ తినడం వల్ల బర్డ్ ఫ్లూ ఇతర వ్యాధులు వస్తున్నాయని అపోహాలు నమ్మవద్దని మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అన్నారు. శనివారం రామాయంపేట చౌరస్తాలో కొందరు వ్యక్తులు కలిసి చికెన్ మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ చికెన్ తినడం వల్ల ఎలాంటి వ్యాధులు రావాలని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 70 డిగ్రీలు ఉడికితే ఎలాంటి వ్యాధులు సంక్రమించవని ఈ విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అపోహాలు విస్తృత కావడం వల్ల చికెన్, కోడిగుడ్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.

## ఎలక్ట్రికల్ స్కూటీపై ప్రియాంక గాంధీకి పోస్ట్ కార్డు



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థినిలకు కాలేజీలకు వెళ్లడానికి ప్రతి ఒక్కరికి ఎలక్ట్రికల్ స్కూటీని పంపిణీ చేస్తామని కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ చెప్పి ఇంతవరకు ఎవరికీ ఇవ్వకపోవడంతో మమ్మల్ని మోసం చేశారని నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు పోస్టల్ కార్డు రాసి ప్రియాంక గాంధీ కి పోస్ట్ ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, కూతురు బిఆర్ఎస్వి స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రేయ రెడ్డి, వారితోపాటు మాజీ టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు ఆంజా గౌడ్, జిల్లా నాయకులు అశోక్ రెడ్డి మండల పార్టీ యువత అధ్యక్షుడు మచ్చేందర్ ఉన్నారు.



## నేడు గురుకుల ప్రవేశ పరీక్ష.. సమయానికి హాజరవ్వాలి

**రామాయంపేట ఫిబ్రవరి 22(సిరి న్యూస్):** రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్షకు ఆదివారం నాడు ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని, తిరిగి మధ్యాహ్నం 1 గంట సమయానికి ముగుస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు ఉదయం 10:30 గంటల లోపు హాజరుపరచాలని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు తమ హాల్ టికెట్, ఆధార్ కార్డులను వెంట తీసుకొని తప్పకుండా రావాలి. విద్యార్థులు సమయానికి రానిచో వారిని పరీక్షకు అనుమతించరని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల రామాయంపేట ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు.